# తీసిపోని తెలివి

"ఇదుగోండి. ఈ మాటు జీతం రాగానే నేనో రెండుచీరెలు కొనుక్కోవాలండి. బొత్తిగా చీరెలు లేవు" అని యింటికిరాగానే కాఫీ కప్పు చేతికిస్తూ లక్ష్మి మొదలుపెట్టింది. శర్మ వినిపించుకోనివాడల్లే కళ్లజోడుతీసి తుడువ నారంభించాడు.

"మొన్న పేరంటానికి వెళ్ళడానికి చీర లేక మానుకోవలసి వచ్చింది. ఏమిటి చెప్పండీ దరిద్రం? ఎప్పటికప్పుడు క్రొత్త ఖర్చులు వస్తూనే వుంటాయి. ఈ మారు ఏ ఖర్చు తగ్గించుకుంటారోగాని, నాకు రెండు చీరెలైనా కొనకతప్పదు." అని మళ్ళీ అందుకుంది లక్ష్మి. శర్మ ఏమీ మాట్లాడకపోయేసరికి లక్ష్మి అతని ముఖం వంక తేరిపార చూచింది.

"మిమ్మల్నేనండి. గోడకు, పటాలకి ఉపన్యాసం యిస్తున్నాననుకున్నారా?"

శర్మ తలఎత్తాడు. "గోడలు, పటాలు చీర లివ్వవని, నాకే చెపుతున్నావని తెలుసు. కానీ 40 రూపాయలు నవుకూతే దెల్లా? 20 రూపాయలకు తక్కువ చీరెలు తమకి పనికి రావాయె."

లక్ష్మి చటుక్కున ఎత్తుకుంది.

"అవునుగానీ, అడగడం మర్చిపోయాను. మీరు దీపావళికి కొన్న నల్లచీర ఎంతండీ?"

"18 రూపాయలు. ఏం, అల్లా అడుగుతున్నావు?" లక్ష్మిముఖాన చిరునవ్వు విరిసింది. "18 రూపాయలా ఏం?" అంటూ సూటిగా కళ్లల్లోకి చూచింది.

"కాక, చవగ్గా దొరుకుతున్నాయా ఏమిటి చీరలు?"

"సరేగానీ, మొన్న వాళ్ళ సరోజిని కట్టుకున్న చీరకూడ నా చీరలాంటిదేగా?"

"ఔను. ఐతే ఏమంటావు?"

"సరోజిని 10 రూపాయలకు కొన్నదిట. మీ రెందుకు 8 రూపాయలు దండగ పెట్టారు?"

"నేను కొన్నది 18కే. అప్పటికీ యిప్పటికీ ధరలలో సహస్రాంశం తేడావున్నది తెలుసా?"

**"జానకీరాణి"**

"సరోజిని కూడా దీపావళికే కొన్నది తెలుసా?" లక్ష్మి చిలిపినవ్వులు శర్మకి చిరాకు కలిగించాయి.

"నా మాటకంటే, సరోజిని మాటమీద నీకు నమ్మకం యెక్కువా?" అన్నాడు కోపంగా శర్మ.

"అయ్యో రాత. మీ మాట నమ్మకే కూడాను. ఇంతకీ 10 రూపాయలకు రావాల్సింది 18 రూపాయ లెందుకైందీ? అంటాను."

"ఏమోమరి. వాళ్లాయనేమైనా చవగ్గా కొనుక్కొచ్చాడేమో."

శర్మ తలవంచి, నవ్వును దాచి మాట్లాడుతున్నాడని లక్ష్మి కనిపెట్టింది.

లక్ష్మి కోపంతో మాట్లాడుతున్నప్పుడు చూపే భావప్రదర్శనలు చిత్రవిచిత్రాలుగా వుంటాయి. అది చూస్తే శర్మకి నవ్వు. ఆమె మండిపడుతుంటే అతను నవ్వుతుంటాడు. అతను నవ్వినకొద్దీ లక్ష్మికి మరింత ఆగ్రహం.

"ఎందుకల్లా లోపల్లోపల నవ్వుకుంటారు? మహా గొప్ప తెలివే ఐనకాడికి డబ్బు దండగపెడ్తూ 'ఖర్చులు తగ్గించాలి, తగ్గించాలి' అంటూ ధర్మపన్నాలు చెపుతారు. ఆ 8 రూపాయలతో యీ నెల చాకలిఖర్చు పూరేది. అన్ని విషయాల్లో మీ రింత మందంగా వుంటారేమండీ?" లక్ష్మి కోపం పట్టలేకపోయింది.

శర్మకి మనస్సు చివుక్కు మనిపించింది.

"నేనేమీ దండగ చేయటంలేదు."

"లేకపోతే 10 రూపాయల చీర 18 రూపాయలకు కొనడమేం? అది దండగ కాదా?"

"నేనేమీ 18 రూపాయలకు కొనలేదు."

"ఖరీ దెంతని అడిగితే 18 అని చెప్తారేం?"

"18 రూపాయలకు కొన్నాను కాబట్టి అల్లా చెప్పాను."

"అదేమిటండీ! దండగ పెట్టలేదంటారు మళ్ళీ 18 కే కొన్నానంటారు. అంత తికమకగా మాట్లాడుతారేం?"

శర్మ వాదించలేక దబాయించటం మొదలెట్టాడు. "నేను చెప్పేది నీకు అర్థం కావటంలేదా? నేను 18 కి కొన్నాను. దండగేమీ పెట్టలేదు."

లక్ష్మి ఒక్క క్షణం తీక్షణంగా చూచింది. "పదండి తలంటుతాను. బుఱ్ఱ వేడెక్కి ఒళ్లు మర్చిపోయారల్లే ఉంది." అంటూ లక్ష్మి లోపల కెళ్లింది. తిరిగి ఫలహారంతో వచ్చింది. ఆమెకు మరొక సందేహం కలిగింది.

"మరి బిల్లులో 18 అని వ్రాసి వుంది కాదండీ?"

"ఔను. 10 ని 18 చేయడానికి ఒక్కసున్న క్రింద అతికిస్తే చాలని తెలియదా కలకంఠీ!" లక్ష్మి చిన్నబుచ్చుకుంది. "ఎందుకొచ్చిన అవస్థండీ అదంతా? 10 రూపాయలే అంటే నేను కొట్టేదాన్నా. తిట్టేదాన్నా!"

ఆపైన ఒక్కమాటైనా అనకుండా బల్ల సర్దసాగింది. ఇల్లాంటి విషయాల్ని గురించి కనీసం రెండుగోజులైనా దెప్పిపొడిచే లక్ష్మి నిశ్శబ్దంగా ఉండేసరికి శర్మకి అపరిమితమైన ఆశ్చర్యం వేసింది

"లక్ష్మీ, యింతకీ ఆ చీర కట్టుకోవటం మానేసినట్లు వున్నావే?"

(40 వ-పేజీ చూడండి)

ఒక గంటలో యౌవ్వనము

కామ స్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడ్డు. రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో, మెయిన్ రోడ్డు. నెల్లూరు ఆర్యన్ ఫార్మసీ.

## జిగిబిగి

(15-వ పేజీ తరువాయి)

కుశేగా వున్నారు. వాళ్ళు...నీకు వినిపిస్తూంటాయనుకుంటూ ఆవిడ అంకెలు. !

ఆమ్లెట్ కత్తితో కోసి ఫోర్కుతో గుచ్చి వోక ముక్క యెత్తి నోట్లో పెట్టుకుంటూ నావేపు ఓరగా చూసి, ముసిముసి నవ్వుతో అన్నాడు, 'వాడి ఓర్మికి మెచ్చుకోవాలి కదూ...'

నాకు చిర్రెత్తింది. 'శివా.. మీ సుకుమారాన్ని యిటీవల చూసేవా ?'

'లేదురా. గొంతెత్తే ఖళ్ళయింది ఎలా వుంటాడు ! ఆ హిడింబి వాడిని మింగివేసి వుంటుంది. !

'లేదురా వాడే దాన్ని మింగేసేడు. రోజూ మెత్తగా తంతాడు - రోజూ వో అరగంట, తప్పన్నా లేకపోయినా, పాశాలలో పీరియడ్‌లా చింతకాయ పచ్చడి చేస్తాడు'

మా యెదురుగా యెదురింటాయన వొస్తున్నాడు. అతడీ రోజులలో నాకు 'నమస్తే' చెప్పుతాడు. నేను జాలిగా నమస్తే అందుకుంటా.

'అదేమిటండోయ్ పాలడబ్బాలా వుంది !'

'ఔను'

'ఇంతరాత్రి!'

'మా ఆవిడ సినీమాకు వెళ్ళింది మర్చిపోయిందనుకొంటా...'

మర్నాడుదయం మాకుమ్మంలో, నేను దంతధావన చేస్తూంటే, పొరుగింటాయన పైకెడుతున్నాడు. నాదగ్గరకు రాగానే-

'నమస్తే'

'నమస్తే...అన్నట్టు నిన్నరాత్రి... మీ ఫ్రండట...నాకూ స్నేహితుడే...శివానందం అగుపించేడు...'

'ఓహో హో...వాడా...కులాసాగా వున్నాడా...

'వాడికేం పూలరంగడిలా వున్నాడు'

'వాడు పరమ ఛాందసుడండోయ్ ! క్లాసులో మాంసాహారుల ప్రక్క కూచునేవాడు కాడు...వాసన కొడుతుందిట... మేం వాడిని 'స్వామీ శివానందా' అని వుడికించేవాళ్ళం'

★

## తీసిపోని తెలివి

(22-వ పేజీ తరువాయి)

"ఊఁ." అనేసి బల్ల సర్దుతూనే ఉంది లక్ష్మి. శర్మకి కుతూహలం ఎక్కువైంది

"ఐతే నీ పని బాగుంది కొన్న చీరలు పెటలో పెట్టి పూజిస్తూ, కొత్తవాటకోసం పేచీపెడ్తావేం ?" లక్ష్మి మాట్లాడలేదు. పెదవులపై సాక్షాత్కరించనున్న చిలిపి నవ్వును దాచేస్తోంది.

"నిజం చెప్పమంటారా ఎందుకు కట్టుకోవటంలేదో ?"

"ఏమైనా రహస్య ముందా యేమిటి శ్రీమంపతిని ?"

"రహస్యమే. ఇన్నాళ్లు చెప్పడానికి భయపడ్డాను. కానీ, యివాళ్ల తమ ప్రతాపం తెలియవచ్చేసరికి యిక దాచడం అనవసర మనిపిస్తోంది." అన్నది లక్ష్మి ఉపోద్ఘాతంగా. శర్మకి అంతుచిక్కలేదు విషయ మేమిటో.

"ఇంతకీ దేవిగారి భావమేమిటో అవగాహన కావటంలేదు."

"దీపావళినాడు కొన్నారా ఆ చీర. అవాళ్లే అరుగుమీదనుంచుని పక్కనింటి వాళ్ళ రామం కాల్చే తూటాలను చూస్తున్నాను. ఇంతలోకే రామం స్నేహితుడెవరో తూటావిసిరేసరికి నిప్పురవ్వలు చీరమీదపడి, కుచ్చెళ్ళలో పావుగజం మేర కాలిపోయింది. అప్పటినుంచీ మీకు చెప్పడానికి దడుస్తూ, పెట్టెలో దాచాను. మీరు చేసిన ఘనకార్యం ముందు యిది ఏపాటిదని యివాళ్ళ చెప్పేశాను. అరే ! ఎందుకంత ఆశ్చర్యపోతారు ? మీ కంటే తెలివిగల పనేమీ నేను చెయ్యలేదులెండి"

ఆశ్చర్యంతో శర్మగుండె ఆగిపోయిందేమో ?

★

## రేడియో గింజలు

(23-వ పేజీ తరువాయి)

బుట్ట కిందెట్టి డబ్బు లెక్కపెడుతూందీ. చంకలో కుర్రాడు రేడియో పాటకి కర్లెపెదుపుతున్నాడు. క్లార్కుకి అర్థం కాలేదు

'బియ్యం యిక్కడెందుకుంటాయ్?' అని గద్దించాడు.

'మ రెక్కడుంటాయ్ ప్రతీవోడు యిదొటి నేర్చుకున్నాడు తిండి మీకేగాని మా కక్కరలేదా? ఏమో గింజలు రేడియో గింజలే తింటాం ఏం చేస్తాం?'

క్లార్కు విభ్రాంతుడయ్యాడు. అతని కేసో తట్టి, 'సరే. రెండు నిమిషాలోపిక పట్టు' అని చెప్పి తనలో తనే నవ్వుకొన్నాడు

ఇంతలో సంగీతం ఆగింది. 'చెన్నపురి బజార్లో ఈనెల పదవ తేదీనున్న ధర పచ్చి బియ్యం మొదటిరకం రెండింపేరియల మణుగుబస్తా సంచీతోసహా ముప్ఫయి నాలుగు రూపాయల నాలుగణాల నాలుగు పైసలు...' అని చదివేస్తోంది రేడియో. పల్లె పడుచు గ్రహించింది. 'ఇదా బాబూ! నేనింకా రేడియో గింజలంటే సరికొత్తబియ్యమనుకున్నాను. తిండి లేక చచ్చిపోతూ కూలాటోళ్లతోటా సరసాలు. ఆ చెప్పె వాడికేనా బుద్ధుండాలి. ఆడికి లేకపోతే సదువుకున్నాడికి నీకేనా వుండాలిగందా?' అంటూ వుగ్రరూపం దాల్చి వెళ్లిపోయింది. రేడియో ధ్వనిలో క్లార్కుకి ఏమీ వినిపించలేదు. రేడియో నిత్యం ఇలా చెబుతూనే వుంది. కాని ఆ పడుచు ఆకలిమంటలతో అన్న వాక్యాల్ని మాత్రం ప్రసారం చెయ్యలేకపోయింది.


★


చదవండి / తెనుగు మాస పత్రిక

జయభారత్



## సైకిళ్లు కొనండి



కొత్త సైకిళ్లను టోకు ధరలకు వాయిదాల పద్ధతి మీద కొనండి. సరి కొత్త సరకులు. 1952 ఏప్రిల్ 30 లోగా మీ ఆర్డరు యిచ్చి ఈ అపూర్వావకాశమును వినియోగించుకొనండి సైకిళ్లు ఈ తుది తగ్గింపు అవకాశమును పోగొట్టుకోనవదు. మొదట 25% చెల్లించి మిగతా సొమ్ము అయిదు నెలసరి వాయిదాలలో చెల్లించవలెను.

| | | | |
|---|---|---|---|
| హింద్ | సైకిల్ | ...రు. | 155/- |
| ఇంగ్లిష్ | ,, | .. రు | 185/- |
| ఫిలిప్స | ,, | .. రు | 235/ |
| హెర్క్యులెస్ | ,, | .. రు | 245/ |
| బి. ఎస్. ఏ | ,, | ...రు | 2F8/- |
| రాలీ | ,, | ...రు. | 365/ |

మీకు కావలసిన సైకిలుకు వెంటనే ఆర్డరివ్వండి. మీ పూర్తి అడ్రెసు, దగ్గరి రైల్వే స్టేషన్ వ్రాయండి కొత్త డన్‌లప్ టైర్లు ట్యూబులతో కొత్త సరుకులు గ్యారంటీ యివ్వబడినవి షరతుల ప్రకారం వేగంగా డెలివరీ ఇవ్వబడుచు, రైల్వే రసీదులు పంపబడుచున్నవి.

MIDLAND
TRADING Co. Ltd.,
P. Box 16605, Calcutta 4